బీఆర్ఎస్ నేత కుటుంబానికి మాజీమంత్రి పరామర్శ


బాలమ్మ మృతదేహానికి నివాళులర్పిస్తున్న గట్టుయాదవ్

గోపాల్‌పేట, మార్చి 7 : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాలరాజు తల్లి బాలమ్మ (70) మృతిచెందింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, మాజీఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి అందుబాటులో లేకపోవడంతో బాలరాజును ఫోన్‌లో పరామర్శించారు. ఆమెమృతిపట్ల తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కాగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ ఆమె మృతదేహం వద్ద పూలమాల ఉంచి నివాళులర్పించారు. వారివెంట తి రుపతియాదవ్, మణ్యంనాయక్, మాజీ వైస్ఎంపీపీ చంద్రశేఖర్, రాజేశ్‌గౌడ్, మాజీ సర్పంచు శ్రీనివాసులు, జిల్లా మీడియా కన్వీనర్ అశోక్, మతీన్, భాస్కర్ ఉన్నారు.

శారీరక దృఢత్వానికి క్రీడలు అవసరం

- ఎస్పీ రావుల గిరిధర్

మాట్లాడుతున్న ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, మార్చి 7 : మానసిక శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో అవసరమని ఎస్పీ రావులగిరిధర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సిల్వర్ జూబ్లీక్లబ్ ఆధ్వర్యంలో దివంగత నర్సిరెడ్డి , బాదం పాండురంగయ్య స్మారక పురుషుల ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు సిల్వర్‌జూబ్లీ క్లబ్ సభ్యులు నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్ క్రీడలకు ముఖ్యఅతిథిగా ఎస్పీ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ముందుగా క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులతో పాటు, క్రీడల నిర్వాహకులకు ఎస్పీ అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో సీఐ కృష్ణ, సిల్వర్ జూబ్లీక్లబ్ అధ్యక్షుడు సత్యశీలారెడ్డి, సెక్రటరీ కృష్ణారెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ దామోదర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ రమేశ్, ట్రెజరర్ నరసింహా తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో తాండవిస్తున్న సమస్యలు : సీపీఎం

అమరచింత, మార్చి 7 : ప్రజా సమస్యలను పరిష్కరించే ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో లేకపోవడంతో క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు పేరుకుపోయాయని వాటి పరిష్కారానికి అధికార యాంత్రంగం చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల నాయకులు అజయ్, వెంకటేశ్ కోరారు. పార్టీ ఇంటింటి సర్వేలోభాగంగా సీపీఎం నాయకులు అజయ్, వెంకటేశ్ తదితర ప్రతినిధి బృందం శుక్రవారం మండలంలోని, పాంరెడ్డిపల్లి, చంద్రనాయక్‌తండా గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రజాసమస్యలను తెలుసుకున్నారు. గ్రామాల్లో ప్రజాసమస్యలు తాండవం చేస్తున్నాయని వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు అజయ్, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

కళానైపుణ్యాలను వెలికితీయడం సంతోషకరం

అట్టముక్కలతోఎడ్లబండిని తయారు చేసిన విద్యార్థులు

అయిజ, మార్చి 7 : విద్యార్థుల్లోని దాగి ఉన్న కళా నైపుణ్యాలను వెలికి తీయడం సంతోషకరమని ఎంఈవో రాములు అన్నారు. శుక్రవారం పట్టణంలోని జీవీఆర్ఎం ఉన్నత పాఠశాలల కళా మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఇండ్లలో నిరుపయోగకరమైన వస్తువులతో అందమైన కళాకృతులను తయారు చేసి ప్రదర్శించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రాఘవేంద్రరావు, హెచ్ఎం సతీష్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీబీ డ్యాం నుంచి కొనసాగుతున్న నీటివిడుదల


తుంగభద్ర నదిలోకి చేరుతున్న నీళ్లు

అయిజ, మార్చి 7 : కర్ణాటకలోని టీబీ డ్యాం నుంచి నీటి విడుదల కొనసాగుతోంది. ఆర్డీఎస్ ఆయకట్టుతోపాటు ఏపీలోని కర్నూల్ జిల్లాలోని యాసంగిలో సాగు చేసిన పంటలకు సాగునీరు అందించడంతోపాటు టీబీ నదీతీర ప్రాంత గ్రామాలకు తాగునీటి ఇబ్బందులను తీర్చేందుకు తుంగభద్ర జలాశయం నుంచి ఆర్డీఎస్, కేసీకెనాల్ నీటి వాటా నుంచి 4వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. 2024-25 ఏడాదికి గానూ ఆర్డీఎస్, కేసీకెనాల్ కేటాయించిన నీటి వాటా నుంచి 9రోజులపాటు 2.6 టీఎంసీల నీటిని టీబీ డ్యాం నుంచి నీటిని దిగువకు వదులుతున్నారు. టీబీ డ్యాం దిగువన ఉన్న ఎల్ఎల్‌సీ ప్రధానకాల్వ ఎస్కేప్‌ల ద్వారా ఈ నెల 13 వరకు తుంగభద్ర నదిలోకి విడుదల చేస్తున్నారు. ఈనెల 9 నాటికి కర్ణాటకలోని ఆర్డీఎస్ ఆనకట్ట (రాజోళి బండ డైవర్సన్ స్కీం)కు నీళ్లు చేరుకుంటాయని ఆర్డీఎస్ ఈఈ విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. అక్కడి నుంచి తెలంగాణ రాష్ట్ర పరిధిలోని ఆర్డీఎస్ ఆయకట్టులో సాగుచేసిన పంటలకు ఈ నెల 10న నీళ్లు చేరుతాయని వెల్లడించారు. యాసంగి చివరితడులు ఇచ్చేందుకు అన్నిరకాలా చర్యలు తీసుకుంటామన్నారు.

32మంది విద్యార్థుల గైర్హాజరు

అయిజ, మార్చి 7 : పట్టణంలోని మూడు పరీక్షా కేంద్రాల్లో జరుగుతున్న ఇంటర్ పరీక్షలకు 32మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, హరిహర, అరోరా జూనియర్ కళాశాలల్లో శుక్రవారం ఇంటర్‌మొదటి సంవత్సరం ఇంగ్లిష్ పరీక్ష నిర్వహించారు. మూడుపరీక్షా కేంద్రాలకు 738 మంది విద్యార్థులను కేటాయించగా, 706 మంది హాజరుకాగా, 32 మంది గైర్హాజరైనట్లు ఆయా కళాశాలల చీఫ్ సూపరింటెండెంట్లు రాములు, రంగన్న, రామచంద్రయ్యలు తెలిపారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని వారు కోరారు.

కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

గట్టు, మార్చి 7 : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలు కొనసాగుతున్నాయి. మూడోరోజు మొదటి సంవత్సరానికి సంబంధించి ఇంగ్లీష్ పరీక్ష నిర్వహించారు. జనరల్‌కు సంబంధించి 287 మంది విద్యార్థులకు గాను 280మంది, ఒకేషనల్‌కు 65 మంది విద్యార్థులకు 62మంది పరీక్షకు హాజరయ్యారు. ఏఎస్సై అయ్యన్న ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ I, MOHAMMED ABDUL RUB S/o MOHAMMED ABDUL SATTAR, R/o : 1-6-20/2, OPP: Old Bus Depot, Railway Station Road, Mahabub Nagar - 509001. Changed my son name from MOHAMMED HUZAIFAH to MOHAMMED ABDUL HUZAIFAH, Passport No : X 8758831.
NT-MBNR

PLOT FOR SALE
★300 Sq.Yards Plot having High-tension Power Line with East Face at Marlu, MBNR, Rs. 18L. 9700678568.
NT-09423

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- ఘనంగా మహిళా దినోత్సవం

గద్వాలలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

గద్వాల,మార్చి7 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లికృష్ణారావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి, ఆయన సతీమణి బండ్లజ్యోతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరై మహిళలనుద్దేశించి మాట్లాడారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. నియోజకవర్గ మహిళలకు అన్నివేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మహిళా దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు మహిళలతో కలిసి కేక్ కట్ చేశారు.

అత్యున్నత స్థానంలో ఉండాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

వనపర్తి టౌన్, మార్చి 7 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అత్యున్నత స్థానంలో నిలవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్. సునీత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన న్యాయ స్థానంలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో అత్యున్నత స్థానంలో ఉండాలని కోరారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు కవిత, రవికుమార్, జానకి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

న్యాయమూర్తులకు సన్మానం

వనపర్తి టౌన్, మార్చి 7 : వనపర్తి జిల్లా కోర్టు న్యాయమూర్తులను ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రజిని, ప్రిన్సిపాల్ సీనియర్ న్యాయమూర్తి కవిత, మొదటి అదనపు సివిల్ జడ్జి శ్రీలత, రెండోఅదనపు జూనియర్ సివిల్‌జడ్జి జానకి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీతాదేవీలను సన్మానించినట్లు ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లాధ్యక్షుడు నిరంజనయ్య తెలిపారు. కార్యక్రమంలో జైభీమ్ సంస్థ ఉపాధ్యక్షుడు ఆనంద్, బండారుశ్రీనివాస్, నాగరాజు, చెలిమిసంస్థ అధ్యక్షుడు రవి, బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్‌యాదవ్, శారద పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణించాలి

గద్వాల అర్బన్, మార్చి 7 : ప్రస్తుత సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో రాణిస్తున్నారని, అ లాగే అన్ని ప్రాంతాల్లో కూడా మహిళలు రాణించాలని న్యాయమూర్తి లక్ష్మి పేర్కొన్నారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు.

విధుల్లో రాణించాలి : ఎస్పీ

మహిళలు తమ విధులు గొప్పగా రాణిస్తూ ఇతరులకు అదర్శపాయంగా నిలవాలని ఎస్పీ తోటశ్రీనివాసరావు సూచించారు. 8వ తేది మహిళ దినోత్సవం పుస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో మహిళ అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సాయుధ దళ డీఎస్పీ నరేందర్ రావు, అధికారులు నాగేశ్వర్ రెడ్డి, వెంకటేశ్, రజిత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

వడ్డేపల్లి, మార్చి 7 : శాంతినగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ రామా ఓబులేసు ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం నిర్వహించారు. అదేవిధంగా రామాపురం పాఠశాలలో ఇన్‌చార్జ్ హెచ్ఎం దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

పాన్‌గల్‌లో తల్లిదండ్రులను సన్మానిస్తున్న దృశ్యం

మహిళామణులకు సన్మానం

పాన్‌గల్, మార్చి 7 : మహిళాదినోత్సవం సందర్భంగా ముందస్తుగా శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు పూలమాల, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం పద్మ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చదువే ప్రధాన ఆయుధం

వనపర్తి టౌన్, మార్చి 7 : స్త్రీలు అనేక రంగాల్లో ముందుండాలని స్త్రీ సాధికారత సాధించేందుకు చదువే ప్రధాన ఆయుధమని మహిళా డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు.

వనపర్తిలో మాట్లాడుతున్న న్యాయమూర్తి సునీత

గద్వాల మాట్లాడుతున్న న్యాయమూర్తి లక్ష్మి

మహిళలతో సమావేశమైన ఎస్పీ శ్రీనివాసరావు

రేషన్‌బియ్యం పట్టివేత

మదనాపురం, మార్చి 7 : అక్రమంగా ఆటోలో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్న ఘటన శుక్రవారం మదనాపురంలో చోటుచేసుకున్నది. ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆత్మకూరు వైపు నుంచి మదనాపురానికి ఆటోలో రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారన్న సమాచారం తెలిసింది. దీంతో రైల్వేగేట్ సమీపంలో బియ్యం లోడ్‌తో వస్తున్న ఆటోని పట్టుకోవడం జరిగిందన్నారు. పౌరసరఫరాల శాఖ అధికారుల వచ్చి రేషన్ బియ్యంగా గుర్తించి 9 క్వింటాళ్ల బియ్యాన్ని సీజ్ చేశారని, భద్రతా నిమిత్తం కొత్తకోట స్టాక్‌పాయింట్‌లో అప్పగించడం జరిగిందన్నారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

కోర్టుతీర్పుపై ఆందోళన విరమణ

అమరచింత, మార్చి 7 : ఆత్మకూర్‌లో బాబానగర్‌లో శ్రీనివాసులు రోడ్డును కబ్జాచేయడంతో సీపీఐ ఆధ్వర్యంలో 9 రోజులుగా నిరసన చేపడుతున్నామని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు వెల్లడించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. దీంతో వారు హైకోర్టును అశ్రయించడంతో భూకబ్జాలపై నాలుగు వారాల్లో నివేదిక సమర్పించాలని ప్రభుత్వ అధికారులకు అదేశాలు వచ్చాయి. దీంతో కోర్టు తీర్పును తాము నిరసన శిబిరాన్ని తాత్కాలికంగా విరమిస్తున్నామన్నారు.

రాజీ మార్గంతోనే కేసులు పరిష్కారం

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కుషా

గద్వాల అర్బన్, మార్చి 7 : కక్షిదారులు ఏండ్ల తరబడి కోర్టుల చుట్టు తిరగకుండా రాజీమార్గంలో సివిల్ కేసులను పరిష్కరించుకోవడం లోక్‌అదాలత్ తోనే సాధ్యమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కుషా పేర్కొన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని న్యాయస్థానంలో ప్రెస్‌మీట్ నిర్వహించి మాట్లాడుతూ.. గద్వాల, అలంపూర్ న్యాయస్థానాలలో నిర్వహించిన కేసులలో భార్యాభర్తల మధ్య తగాదాలే, భూ సమస్యలు, గృహహింస, డ్రంకెన్‌డ్రైవ్, చెక్ బౌన్స్, ఇన్సూరెన్స్ తదితర రాజీపడే కేసులు అన్నింటిని లోక్‌అదాలత్‌లో పరిష్కరించుకోవాలని సూచించారు. జిల్లాలో మొత్తం రూ.7వేలు కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కోర్టు న్యాయమూర్తులు తదితరులు ఉన్నారు.

ఎల్ ఆర్ఎస్ 25 శాతం రాయితీతో చేయించుకోవాలి

- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

వనపర్తి టౌన్, మార్చి 7 : మార్చి చివరి నాటికి 25శాతం రాయితీతో ఎల్ఆర్ఎస్ చేయించుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శుక్రవారం మున్సిపల్ పరిపాలన కార్యదర్శి దానకిశోర్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో హాజరై మాట్లాడుతూ.. అనుమతి లేని లే అవుట్‌లో ప్లాట్లు కొన్న వారు తప్పనిసరిగా ఎల్ఆర్ఎస్ పేమెంట్ చేసి క్రమబద్ధీకరణ చేసుకోవాలని సూచించారు. అందుకు 25శాతం రాయితీని ప్రభుత్వం కల్పిస్తుందని ఈ అవకాశాన్ని ప్లాట్ల యజమానులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆగస్టు 26, 2020 తర్వాత జరిగిన సేల్స్ డీడీలు, గిఫ్ట్ సెటిల్‌మెంట్‌లు, పార్టిషన్ డాక్యుమెంట్‌లలో ప్లాట్ల ఓనర్స్ ఉంటే చివరి అవకాశమని చెప్పారు. మళ్లీ డిస్కౌంట్ ఉండదని, మార్చి 31 వరకే ఉంటుందని, ఆ తర్వాత ప్లాట్లకు అమ్మకాలు కొనుగోలు చేయడానికి వీలుండదన్నారు. జిల్లాలోని 48వేల మంది ఎల్ఆర్ఎస్ కొరకు దరఖాస్తు చేసుకున్నారని, ప్రస్తుతం 160 మంది మాత్రమే ముందుకు వచ్చారని చెప్పారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు యాదయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సబ్‌రిజిస్ట్రార్ చంద్రశేఖర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ తదితరులు ఉన్నారు.

పదోతరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు

వనపర్తి టౌన్, మార్చి 7 : మార్చి 21వ తేదీ నుంచి ప్రారంభంకానున్న పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్‌మెంటల్ అధికారులకు పదో తరగతి పరీక్షల నిర్వహణపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకు జరుగనున్న పదోవ తరగతి పరీక్షల్లో మాల్ ప్రాక్టిస్‌కు తావివ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని చెప్పారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 36పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిలో మొత్తం 6,853 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నట్లు తెలిపారు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. పరీక్షహాల్‌లోకి సెల్‌ఫోన్లను ఎలక్ట్రానిక్ గూడ్స్, గడియారాలు అనుమతించవద్దని తెలిపారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రమణ్యం, ఏసీజి గణేశ్, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, ఇతర విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు యూడీఐడీ కేటాయించాలి

- గద్వాల కలెక్టర్ సంతోష్

సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల, మార్చి 7 : దివ్యాంగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి దివ్యాంగుడికి సదరం సర్టిఫికెట్‌కు బదులుగా యూనిక్ డిజేబిలిటీ ఐడీ(యూడీఐడీ)కార్డును కేటాయించాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశహాల్‌లో దివ్యాంగులకు యూనిక్ ఐడెంటిటీ కార్డు జారీవిధానంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దివ్యాంగులకు ఉద్యోగ, ఉపాధి, విద్య, పెన్షన్ల కోసం దేశ వ్యాప్తంగా ప్రయోజనంపొందే విధంగా సదరం సర్టిఫికెట్‌కు బదులు యూనిక్ డిజెబిలిటీ ఐడీకార్డును ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్డు దేశవ్యాప్తంగా ఉపయోగపడుతుందన్నారు. మార్చి 2025 నుంచి 21రకాల అంగవైకల్యం సంబంధించి యూడీఐడీ పోర్టల్ ద్వా రా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇంతకు ముందు సదరం క్యాంప్‌ల ద్వారా ఏడు రకాల అంగవైకల్యాలకు మాత్రమే సర్టిఫికెట్లు జారీ చేసే వారన్నారు. ఇప్పటికే సదరం సర్టిఫికెట్ ఉన్న దివ్యాంగులు తెలంగాణ రా ష్ట్రంలో పెన్షన్ ఇతర ప్రయోజనాలను రాష్ట్రంలో యథావిధిగా పొందగలుగుతారని చెప్పారు. అయితే ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే యూడీఐడీ కార్డు తప్పనిసరన్నారు. 1 మార్చి 2025 నుంచి కొత్తగా దరఖాస్తు చేసుకునే వారు యూడీఐడీ పోర్టల్ www.swavalambancard.gov.in ద్వారానే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇకపై సదరం సర్టిఫికెట్ జారీ చేయబోరని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, అధికారులు సునంద, ఇందిర, నాగేంద్ర పాల్గొన్నారు.

మార్చి 31వరకు అనధికార లే అవుట్ల క్రమబద్ధీకరణ

అనధికార లే అవుట్ల క్రమబద్ధీకరణ ఈనెల 31లోగా చేసుకుంటే 25 శాతం రాయితీ ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సంతోష్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు నర్సింగరావు, లక్ష్మీనారాయణతో కలిసి లే అవుట్ల క్రమబద్ధీకరణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎల్ఆర్ఎస్ కోసం జిల్లాలో మొత్తం 46,739 దరఖాస్తులు స్వీకరించారని తెలిపారు. ఇందులో ఇప్పటివరకు 14,241 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో ఎల్-1 అధికారులు పరిశీలించి సక్రమంగా ఉన్నందున డబ్బులు కట్టేందుకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఇందులో ఇప్పటివరకు కేవలం 254 మంది మాత్రమే డబ్బులు కట్టగా మిగతావారు కట్టాల్సి ఉందన్నారు. మార్చి 31వ తేదీవరకు క్రమబద్ధీకరించుకుంటే వీరికి 25 శాతం మినహాయింపు ఉందన్నారు. ప్రభుత్వ భూములు, బఫర్ జోన్లలో ఉన్న భూములను ఎల్-1,ఎల్-2,ఎల్-3 అధికారులైనా రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శి, ఏఈలు పరిశీలించాలని ఆదేశించారు. వివాదం లేని ప్లాట్లను వారం లోగా రిజిస్ట్రేషన్ ఉత్తర్వులు జారీ చేస్తామన్నారు.

తాగునీటి సమస్యలు లేకుండా ఉండాలి :

జిల్లా వ్యాప్తంగా వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంతోష్ అధికారులకు ఆదేశించారు. కలెక్టరేట్‌లో మండలాల వారిగా తాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల వారిగా తాగునీటి సరఫరా మెరుగు పరిచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. మొత్తం డిమాండ్ సరఫరా సమతుల్యం ఉండేలా చూసుకోవాలన్నారు. ఎక్కడైనా నీటికొరత ఏర్పడితే అధికారులు తక్షణమే స్పందించాలని ఆదేశించారు. గ్రిడ్ అధికారులు, ఇంజినీర్లు సమర్థవంతంగా పని చేయాలన్నారు. సమావేశంలో పరమేశ్వరి,శ్రీధర్‌రెడ్డి, డీపీవో నాగేంద్రం పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలి

జిల్లాలో ఉపాధి హామీ పనులు వేగవంతం చేసి నిర్ధేశిత లక్ష్యాలను త్వరిత గతిన పూర్తి చేయాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ.. ఉపాధి పథకం కింద కేటాయించిన లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఎంపీడీవోలు గ్రామ పంచాయతీల వారీగా లేబర్ మొబిలైజేషన్ ఎక్కువగా ఉన్న దానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులన్నింటిని అత్యధిక ప్రాధాన్యతలో పూర్తి చేయాలని ఆదేశించారు.

మందుల వివరాలు నమోదుచేయాలి

గద్వాల అర్బన్, మార్చి 7 : పురుగు మందుల దుకాణ నిర్వాహకులు రైతులకు మందులు సరఫరా చేసే సమయంలో వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి సక్రియనాయక్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో ఆన్‌లైన్‌పై శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు శ్రీలత ఉన్నారు.

ఓఎల్ ఎంఎస్‌లో నమోదుచేయాలి

మల్దకల్, మార్చి 7 : ప్రతి పెస్టిసైడ్ ఎరువులు దుకాణాల యజమాని తమ స్టాక్ వివరాలను ఓఎల్ఎంఎస్ పోర్టర్‌లో నమోదు చేయాలని ఏవో రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం మండలకేంద్రంలోని రైతు వేదిక భవనంలో మండలస్థాయి పెస్టిసైడ్ డీలర్ల సమావేశం నిర్వహించారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం

అమరచింత, మార్చి 7 : మండలంలోని మాలమాల్ల గ్రామస్తులు సీసీ కెమెరాల ఏర్పాటు కోసం రూ.50వేలు పోగు చేసి శుక్రవారం మాజీసర్పంచ్ సురేందర్ ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ సురేందర్, మాజీ ఎంపీటీసీ భీమన్న ఉన్నారు.

ప్లాస్టిక్ వాడరాదంటూ అవగాహన